క్లుప్తంగా

వైఎస్‌ఆర్‌టీపీ టికెట్ కోసం దరఖాస్తు



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్‌నియోజకవర్గం నుంచి వైఎస్‌ఆర్‌టీపీ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే పండరి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో పార్టీ నాయకులకు దరఖాస్తును అందజేశారు. వైఎస్‌ఆర్‌టీపీ టికెట్ ఇస్తే ఆ పార్టీ తరఫున పోటీచేసేందుకు తాను సిద్ధమని ఆయన అన్నారు.

ఆలయ అభివృద్ధికి శాస్త్రవేత్త విరాళం



భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరాలయం అభివృద్ధికి శాస్త్రవేత్త ఆకిటి రాజిరెడ్డి–పుష్ప దంపతులు గురువారం రూ.50వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శాస్త్రవేత్త దంపతులను సన్మానించారు. పాలక మండలి చైర్మన్ తాటిపల్లి సిద్ధరాములు. విండో చైర్మన్ ఏనుగు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ ద్యావర సాయిరెడ్డి, నాయకులు రాజయ్య, నరేందర్‌రెడ్డి, చంద్రం, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

ఎల్లారెడ్డి: బ్యాంకర్లు వారి పరిధిలో కార్పొరేషన్, క్రాప్ రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ భార్గవ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట, గాంధారి మండలాల బ్యాంకు మేనేజర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. మేనేజర్లు వారి బ్రాంచి పరిధిలో క్రాప్ లోన్, మహిళా సంఘాల రుణాలు, కార్పొరేషన్‌కు సంబంధించిన రుణ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఎస్‌బీఐ మేనేజర్ రమేశ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

కేంద్రసచివాలయ ఉద్యోగుల పర్యటన

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి(కె)లో కేంద్రప్రభుత్వ సచివాలయ ఉద్యోగుల బృందం సభ్యులు మూడవరోజైన గురువారం పర్యటించారు. వైకుంఠధామం, సోలార్ విద్యుత్ ప్రాజెక్టును పరిశీలించి గొర్రెల పంపిణీ పథకం, కళ్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. బృందం సభ్యుల్లో భగవంత్, సంజీవ్ శరణ్(హర్యానా), దినేష్ క్రైన్(ఢిల్లీ), సుమిత్ సౌరవ్, నిఖిల్ కుమార్(బీహార్), పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ రమేశ్ తదితరులున్నారు.

విద్యార్థుల కోసం ప్రత్యేక డిక్షనరీ

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణంలోని కాకతీయనగర్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, కవి, రచయిత సిరిగాద శంకర్ విద్యార్థుల కోసం ఆసియా బేగం సహకారంతో ఉర్దూ–ఇంగ్లిష్, తెలుగు–తెలుగు డిక్షనరీని రూపొందించారు. తెలంగాణ ఉర్దూ అకాడమీ ప్రతులను పరిశీలించి పుస్తక రూపంలో తీసుకురావడానికి సిరిగాద శంకర్ అనుమతి తీసుకున్నారు. రాష్ట్రంలో ఉర్దూ రెండోఅధికార భాషగా ఉన్నందున వ్యవహారికంగా పుస్తకం ప్రయోజనకరంగా ఉంటుందని శంకర్ అన్నారు.

సైనికుల్లా పనిచేయాలి

బాన్సువాడ రూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం కోసం బూత్ కమిటీ ఇన్‌చార్జీలు సైనికుల్లా పనిచేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ కోరారు. బోర్లం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గోపన్‌పల్లి సాయిలు అధ్యక్షతన గురువారం నిర్వహించిన బూత్ కమిటీ ఎంపిక సమావేశానికి మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్‌తో మోహన్‌నాయక్ హాజరయ్యారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఈసారి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. శుక్రవారం సోమేశ్వర్ రైతువేదికలో నిర్వహించనునన బూత్‌కమిటీల శిక్షణ కార్యక్రమానికి స్పీకర్ పోచారం హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు కమటాల శ్రీనివాస్‌రెడ్డి , నర్సింలు, దేవేందర్‌రెడ్డి, మంద శ్రీనివాస్, మన్నె చిన్నసాయిలు, పుట్టి లక్ష్మణ్, మోహన్‌రెడ్డి, ఇంద్రసేన్‌రెడ్డి, సాయిరెడ్డి, జోగోళ్ల మోహన్, జగ్గ ఆనంద్, సత్యంపటేల్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

బిచ్కుంద(జుక్కల్) : జుక్కల్ కాంగ్రెస్ టికెట్ తనకే వస్తుందని, ఓటర్లు తనను ఆశీర్వదించాలని నాయకుడు తోట లక్ష్మీకాంతరావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలకుల అశ్రద్ధ, ఎమ్మెల్యేను ప్రశ్నించే వారు లేకపోవడంతో జుక్కల్‌లో అభివృద్ధి ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉందన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించి మండలాల నాయకులు మండల మేనిఫెస్టో తయారు చేయాలని కోరారు. మాజీ జెడ్పీటీసీలు కమల్ కిషోర్, సాహెబ్‌రావు ఆయా మండలాల నాయకులు గోపాల్‌రెడ్డి, వినోద్, ప్రదీప్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవీ నమోస్తుతే..

- కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు
- మండపాల్లో కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు
- దాండియాతో యువతులు, మహిళల సందడి

శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అన్నదానాలు చేశారు. పలుచోట్ల యువతులు, మహిళలు దాండియాతో సందడి చేశారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్‌లో దుర్గాసేవాసమితి ఆధ్వర్యంలో దుర్గామాతకు ఇచ్చిన విశేషహారతిలో ఏ నుగు ఆకారం దర్శనమిచ్చిందని భక్తులు తెలిపారు. అక్కంపల్లి–కిచ్చన్నపేటలో చండీయా గం చేశారు. ఎల్లారెడ్డిలో దీపోత్సవం, నవవిధార్చన కార్యక్రమాలు నిర్వహించారు. దోమకొండ మండల కేంద్రంలోని శివరాంమందిర్ ఆలయ ప్రాంగణంలోని మండపంలో అమ్మవారిని రూ.లక్షతో అలంకరించి బోనాలు సమర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



మాగిలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



కామారెడ్డిలో నవదుర్గవ్రతంలో మహిళలు



లింగాపూర్‌లో పూజలు చేస్తున్న మాలధారులు



కల్కినగర్‌లో కుంకుమార్చన





అక్కంపల్లి–కిచ్చన్నపేటలో కుంకుమార్చన, చండీయాగం



తాడ్వాయిలో పూజలు చేస్తున్న మాలధారులు



బోర్లంలో దేవీహోమం



దేశాయిపేట్‌లో కొలువుదీరిన అమ్మవారు



ఎల్లారెడ్డిలో దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు



ఎల్లారెడ్డిలో నవవిధార్చన చేస్తున్న మహిళలు



పెద్దకొడప్‌గల్‌లో పూజలు చేస్తున్న భక్తులు



భిక్కనూరులో అన్నదానంలో పాల్గొన్న భక్తులు



దోమకొండలో రూ.లక్షతో అమ్మవారికి అలంకరణ



అంతంపల్లిలో దీపోత్సవం

బతుకమ్మ సంబురం

సాక్షి నెట్‌వర్క్ : తీరొక్కపూలతో బతుకమ్మ సంబురాలు కళకళలాడుతున్నాయి. బతుకమ్మ భక్తిశ్రద్ధలతో పేర్చిన మహిళలు తమ ఆటపాటలతో సందడి చేశారు. జిల్లాలోని పలుచోట్ల గురువారం సద్దుల బతుకమ్మ నిర్వహించారు. కామారెడ్డి ఎన్పీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయంలో మహిళా సిబ్బంది బతుకమ్మ ఆడారు. ఉద్యోగులు, కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు. నిజాంసాగర్, మహ్మద్‌నగర్, న స్రుల్లాబాద్, సదాశివనగర్, జుక్కల్ మండలా ల్లో అట్ల బతుకమ్మ, లింగంపేట మండలంలో గుడాల బతుకమ్మ, మద్నూర్ మండలకేంద్రంతోపాటు సుల్తాన్‌పేట్, అవాల్‌గావ్ తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు.



గొర్గారం అంగన్‌వాడీ కేంద్రం వద్ద..



తిమ్మాపూర్‌లో..



గొర్గల్ చెరువుకట్ట వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మహమ్మదీనగర్‌లో అట్లబతుకమ్మ..



మద్నూర్‌లో బతుకమ్మను పేరుస్తున్న మహిళలు



దేవునిపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఎండ్రియాల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



లింగంపేటలో..



బోర్లంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జవాన్ కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న స్పీకర్ పోచారం

బాన్సువాడ రూరల్: సిక్కిం వరదల్లో మృతి చెందిన కోటగిరి మండలం సాలూరాకు చెందిన జవాన్ గంగాప్రసాద్ కుటుంబ సభ్యులకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి గురువారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుతో ఫోన్‌లో మాట్లాడి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.5లక్షల ఆర్థిక సాయం, ఇంటిస్థలం, ప్రభుత్వ భూమి అందేలా చూడాలని కోరారు. వీరజవాన్ కుటుంబానికి బాన్సువాడ డివిజన్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ తరఫున రూ.25వేలు అందించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, కోర్వ గంగాధర్, గంగన్‌ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, దొడ్ల కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపన్‌పల్లి నుంచి బీఆర్‌ఎస్ ప్రచారం

నిజాంసాగర్/బిచ్కుంద(జుక్కల్): జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారానకి ముహూర్తం ఖరారయ్యింది. శుక్రవారం బిచ్కుంద మండలం గోపన్‌పల్లి గ్రామం నుంచి జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫాం అందుకున్న హన్మంత్‌సింధే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గడపగడపకు వెళ్లి ఓటు కోరుతామని బీఆర్‌ఎస్ బిచ్కుంద మండల అధ్యక్షుడు వెంకట్‌రావు పేర్కొన్నారు.

స్పీకర్‌కు కులసంఘాల మద్దతు



బాన్సువాడ రూరల్: బాన్సువాడ నియోజవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మరోసారి బరిలో నిలువనున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి దేశాయిపేట్ గ్రామానికి చెందిన బోయసంఘం, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మద్దతు పలికారు. బీఆర్‌ఎస్ యువజన మండల అధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో స్పీకర్ నివాసానికి గురువారం తరలివచ్చి ఏకగ్రీవ తీర్మానప్రతులను అందజేశారు. అలాగే బాన్సువాడ డివిజన్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు స్పీకర్‌ను కలిసి ఎన్నికల్లో మద్దతుగా నిలుస్తామని తీర్మానపత్రం అందజేశారు.

గడపగడపకు కాంగ్రెస్



భిక్కనూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

కామారెడ్డిటౌన్/భిక్కనూరు/రాజంపేట: కామారెడ్డి పట్టణంలోని 24, 25వార్డుల్లో, భిక్కనూరు మండల కేంద్రంతోపాటు కంచర్ల, ర్యాగట్లపల్లి, లక్ష్మీదేవునిపల్లి గ్రామాల్లో, రాజంపేటలో గురువారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారెంటీలను వివరించారు. కామారెడ్డిలో నాయకులు గోనె శ్రీనివాస్, హన్మండ్ల రాజు, భిక్కనూరులో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ కమిటీ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండలాధ్యక్షుడు భీంరెడ్డి, నాయకులు దయాకర్‌రెడ్డి, కర్నాల శ్రీనివాస్, సాజిద్, గజ్జె నాగులు, గజ్జె సురేశ్, నీల అంజయ్య, రవి, సిద్ధాగౌడ్, నరేందర్‌రెడ్డి, రాజంపేటలో వీరన్నపటేల్, బాలకిషన్, రంగ గంగాధర్ గౌడ్, బెస్తం చంద్రం, షాదుల్ పాల్గొన్నారు.

మాకు ప్రాధాన్యతనిచ్చే వారికే మద్దతు

- కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ



ఐక్యతను చాటుతున్న కురుమ నాయకులు

కామారెడ్డి టౌన్: రాష్ట్రంలో కురుమలకు ప్రాధాన్యతనిచ్చే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నర్సింహా స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం కురుమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రాజారెడ్డి గార్డెన్‌లో సభ ఏర్పాటు చేశారు. పేదవర్గానికి చెందిన కురుమలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్ మాట్లాడుతూ కురుమలకు ఉచితంగా గొర్రెలను పంపిణీ చేయాలన్నారు. ప్రత్యేక కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా బడ్జెట్ కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.మహేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోళ్ల మహేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల స్వామి, పలు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కురుమసోదరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలను శాసనసభలో వినిపిస్తా



విలేకరులతో మాట్లాడుతున్న సిద్ధిరాములు

బీబీపేట: కామారెడ్డి నియోజక వర్గ సమస్యలపై ఇప్పటివరకు ఏ నాయకుడూ శాసనసభలో మాట్లాడలేదని, తాను మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నానని బీఎల్‌ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను పుట్టిన ఊరైన మల్కాపూర్ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వడ్ల సాయికృష్ణ, రాజశేఖర్, నాంపల్లి, చంద్రకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఎల్‌ఎఫ్‌లో పలువురి చేరిక

మండలంలోని తుజాల్‌పూర్‌కు చెందిన పలువురు యువకులు బీఎల్‌ఎఫ్ నియోజకవర్గ అభ్యర్థి సిద్ధిరాములు సమక్షంలో పార్టీలో చేరారు. యువకులను సిద్ధిరాములు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆధ్యాత్మికం..

అమ్మవారి వెండివిగ్రహం అందజేత



దోమకొండ: మండల కేంద్రంలోని ఊరడమ్మ వద్ద ఉన్న శక్తి దుర్గామాత మండపంలో 25తులాల వెండి విగ్రహాన్ని గ్రామానికి చెందిన సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య గురువారం అందజేశారు. అమెరికాలో ఉంటున్న ఐరేని పూర్ణిమ తరఫున ఆయన విగ్రహాన్ని మండపం బాధ్యుడు ముత్యంగౌడ్‌కు అందజేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులతోపాటు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి విరాళం



పిట్లం(జుక్కల్): మండలంలోని పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయానికి భక్తులు గురువారం విరాళాన్ని అందజేశారు. కల్‌దుర్తి రాంపూర్‌కు చెందిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి రూ.10 వేల నగదును ఆలయ నిర్వాహకుడు తేజస్వామికి అందజేశారు. దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తేజస్వామి అన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సురేశ్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

గంగారామ్‌కు జుక్కల్ టికెట్ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న విఠల్‌రెడ్డి

బిచ్కుంద(జుక్కల్) : జుక్కల్ కాంగ్రెస్ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారామ్‌కు ఇవ్వాలని, స్థానికేతరులకు ఇస్తే నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పార్టీ పదవులకు రాజీనామా చేస్తామని పీసీసీ డెలిగేట్, సీనియర్ నాయకుడు విఠల్‌రెడ్డి అన్నారు. బిచ్కుందలోని పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానికేతరుడైన లక్ష్మీకాంతరావు తనకే టికెట్ వస్తుందని నాలుగు నెలలుగా కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నాడన్నారు. ఆయనకు టికెట్ ఇస్తే రాజీనామా చేస్తామని తీర్మానం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగ్‌నాథ్, జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జు పటేల్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, మండలాల అధ్యక్షులు గంగాధర్, రమేశ్, దాదారావు, గంగారాం పటేల్, రవీందర్‌రెడ్డి, హన్మాండ్లు, మహేందర్‌రెడ్డి, రహీం పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని మర్కల్ స్టేజీ వద్ద ఉన్న అశోక్ గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించనున్న బీఆర్‌ఎస్ మండల స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరవుతారని పార్టీ మండలాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి తీగల నాగాగౌడ్ గురువారం తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

ఇసుక వేలంపాట

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని మిషన్‌కల్లాలి గుట్టలో అక్రమంగా డంపు చేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు గురువారం వేలం వేశారు. గుట్టలో ఇసుక డంపులున్నాయనే ఫిర్యాదు మేరకు బుధవారం ఆర్‌ఐ సాయిబాబా డంపులను సీజ్ చేశారు. వాటికి వేలం వేయగా ప్రభుత్వానికి రూ.8 వేల ఆదాయం వచ్చిందని ఆర్‌ఐ తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన జాగృతి జిల్లా అధ్యక్షుడు

కామారెడ్డి అర్బన్: భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల అనంతరాములు గురువారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసి మాట్లాడారు. కేసీఆర్ గెలుపు ఖాయమని, భారీ మెజార్టీ కోసం జాగృతి తరఫున కృషి చేస్తామన్నారు.